ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 26.02.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు దేశ వ్యాప్తంగా మహా శివరాత్రి పర్వ దినాన్ని ప్రజలు భక్తి, శ్రద్దలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

2. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈరోజు అరుణాచల్ ప్రదేశ్ పర్యటిస్తారు.

3. ప్రయాగరాజ్‌లో అతిపెద్ద ఆధ్యాత్మిక , సాంస్కృతిక స మ్మేళనం మహా కుం భ మేళా ఈరోజు మహాశివరాత్రి సందర్భంగా ముగుస్తుంది.

4. 2025-26 విద్యా సంవత్సరం నుండి 10వ తరగతికి రెండు దశల్లో బోర్డు పరీక్షలు నిర్వహించడానికి ఉద్దేశించిన ముసాయిదా విధానంపై కేంద్ర మాధ్యమిక విద్యా మండలి (CBSE) ప్రజల నుంచి సూచనలు కోరుతోంది.

**MAHA – MAHASHIRVRATRI**

ఈరోజు దేశ వ్యాప్తంగా మహా శివరాత్రి పండగను భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రసిద్ధ శైవ క్షేత్రాలైన శ్రీశైలం, వేములవాడ, కీసర, ద్రాక్షారామం, శ్రీకాళహస్తి, అమరావతి లోను, మహారాష్ట్రలో శైవ క్షేత్రాలలోనూ భక్తులు దేవాలయాలను సందర్శించి శివు నికి ప్రత్యేక పూజలు చే స్తున్నారు. దేశంలోని మొత్తం 12 జ్యోతిర్లింగాలు ఉండగా, వాటిలో ఐదు మహారాష్ట్రలో ఉన్నాయి: పూణేలోని భీమశంకర్ ,

నాసిక్‌లోని త్రయంబకేశ్వర్, సంభాజీ నగర్‌లోని ఘృష్ణేశ్వర్ , మరాఠ్వాడాలో ఔంధ నాగనాథ్ , పర్లి వైజ్నాథ్ క్షేత్రాలు ఉన్నాయి. అన్ని శైవ క్షేత్రాలను రంగుల రంగల విద్యుత్ దీపాలతో సుందరమయంగా అలంకరించారు. మహాశివరాత్రి సందర్భంగా భజన , కీర్తన, పూజ, మహాభిషేకం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు మహాశివరాత్రి శుభా కాంక్షలు తెలిపారు. సర్వోన్నత దేవుడు మహాదేవుని ఆశీస్సులు అందరికి లభించాలని, దేశం పురోగతి మార్గంలో ముందుకు సాగాలని సామాజిక మాధ్యమ వేదికగా రాష్ట్రపతి ప్రార్ధించారు. అలాగే ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కూడా దేశ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పండుగ స్వీయ-ఆత్మపరిశీలన, ఆధ్యాత్మిక అవగాహనకు ప్రతీక అని ధన్కడ్ సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు దేశ పౌరులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా ప్రజలకు ఆనందం , శ్రేయస్సు, మంచి ఆరోగ్యం లభించాలని పరమ శివుడ్ని ప్రార్ధించినట్లు నరేంద్ర మోదీ సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు.

NSD

## VP - VISIT

ఉప రాష్ట్రపతి జగదీప్ ధ న్కడ్ ఈరోజు అరుణాచల్ ప్రదేశ్‌ను సందర్శిస్తారు. ఒకరోజు పర్యటన సందర్భంగా, ధంఖర్ కామ్లే జిల్లాలోని కాంపోరిజో సర్కిల్ పరిధిలోని బోసిమ్లాలో న్యోకుమ్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఉప రాష్ట్రపతితో పాటు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు కూడా ఈ వేడుకకు హాజరవుతారు. ఉప రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ధంఖర్ రాష్ట్రానికి రావడం ఇది మూడవసారి, కాగా, న్యోకుమ్ అనేది రాష్ట్రంలోని న్యోషి తెగ జరుపుకునే పండుగ. ధరిత్రిపై ఉన్న మానవులందరి మెరుగైన ఉత్పాదకత , శ్రేయస్సు, ఆనందం కోసం ఈ పండుగను జరుపుకుంటారు.

NSD

## PRIME MINISTER ASSAM

అస్సాం ఇప్పుడు అపరిమిత అవకాశాలు కల్పించే కేంద్రంగా , ఆగ్నేయాసియా కు, భారతదేశానికి ప్రవేశ ద్వారంగా మారిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. అస్సాం ఇప్పుడు భారతదేశ తూర్పు ప్రాంతంలో తయారీ కేంద్రంగా మారుతుందని , ఈ వ్యూహాత్మక స్థానం నుంచి ప్రయోజనాలను పొందాలని పారిశ్రామికవేత్తలను కోరారు. నిన్న గౌహతిలో జరిగిన అడ్వాంటేజ్ అస్సాం 2.0 పెట్టుబడి, మౌలిక సదుపాయాల సదస్సు ప్రారంభ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

**PM - గేట్‌వే - అస్సాం**

కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల మెరుగుదల , ఈ ప్రాంతంలో స్థానిక సరఫరా గొలుసులను బలోపేతం చేయడంపై తన ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి తెలియజేశారు.

**NSD**

## PM - VEER SAVARKAR

ఈరోజు స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సావర్కర్ చూపించిన త్యాగం, ధైర్యం, పోరాటాన్ని దేశం ఎప్పటికీ మరచిపోదని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు.
NSD

## DAY MAHA KUMBH

ప్రయాగరాజ్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం మహా కుంభమేళా ఈరోజు మహాశివరాత్రి సందర్భంగా ముగుస్తుంది. గంగా, యమునా, సరస్వతి నదుల సంగమ క్షేత్రమైన త్రివేణి సంగమంలోని వివిధ ఘాట్లలో లక్షలాది మంది భక్తులు , యాత్రికులు పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు , ఇప్పటివరకు 65 కోట్ల 50 లక్షలకు పైగా భక్తులు స్నానాలు చేశారు. 144 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే సంభవించే అరుదైన ఖగోళ కూటమి

సందర్భంగా ఈ సంవత్సరం మహా కుంభమేళా ను ప్రత్యేకం గా నిర్వహించారు . ఈ మహా కుంభమేళా ఆద్యంతం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య చిరస్మరణీయంగా జరిగేలా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

NSD

**MoS MARGHERITA- FOREIGN VISIT**

విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరీటా శుక్రవారం నుండి నాలు దేశాలు అంటే ఉరుగ్వే, బహామాస్, బార్బడోస్, నికరాగ్వా దేశాల లో తొమ్మిది రోజుల పాటు పర్యటి స్తారు. ఉరుగ్వే పర్యటన సందర్భంగా , ఆ దేశ అధ్యక్షుడిగా ఎన్నికైన యమండు ఓర్సీ ప్రమాణ స్వీకారోత్సవంలో భారతదేశం నుంచి ప్రతినిధిగా మార్గరీటా పాల్గొంటారు. ఉరుగ్వేతో మన దేశం బలమైన ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించడానికి చూపుతున్న అత్యంత శ్రద్ధను ఈ పర్యటన స్పష్టం చేస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. గత నవంబర్‌లో గయానాలో జరిగిన 2వ ఇండియా-కారికామ్ శిఖరాగ్ర సమావేశంలో భారత, బహామియన్ ప్రధానమంత్రుల మధ్య జరిగిన చర్చల ఆధారంగా భారత విదేశాంగ సహాయమంత్రి, బహామాస్ లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జరిగే ఈ సమావేశం లో ఇరు దేశాల మధ్య సహకారం కోసం కొత్త మార్గాలను అన్వేషించడం , రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తారు. అత్యంత విజయవంతంగా జరిగిన ఇండియా-కారికామ్ శిఖరాగ్ర సమావేశం తర్వాత , మార్గరీటా బార్బడోస్ తో ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షిస్తారు . కాగా, మార్గరీటా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తరపున ఆ దేశ ప్రతిష్టాత్మక గౌరవ ఆర్డర్ ఆఫ్ ఫ్రీడమ్ ఆఫ్ బార్బడోస్ అవార్డును అందుకుంటారు. భారతదేశం , బార్బడోస్ మధ్య ఉన్న బలమైన బంధాన్ని ఈ అవార్డు ప్రతిబింబిస్తోందని మంత్రిత్వ శాఖ తెలిపింది . అనంతరం మంత్రి తన పర్యటన చివరి దశలో నికరాగ్వాకు వెళతారు . అక్కడ ఆయన ద్వైపాక్షిక సమావేశాలలో పాల్గొంటారు. నాలుగు దేశాల పర్యటనలో భాగంగా మార్గరీటా ఆయా దేశాల విదేశాంగ

మంత్రులతో సమావేశాలు , కీలక రాజకీయ , వాణిజ్య, పరిశ్రమల నాయకులు , భారతీయ డయాస్పోరా సభ్యులతో చర్చలు జరుపుతారు.

**NSD**

## TRUMP - COPPER TARIFF

రాగి లోహం పై సుంకా లు విధించే యోచనను పరిశీలించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ ప్రభుత్వాన్ని ఆదేశించారు. అనేక దిగుమతులపై పన్ను విధించడానికి , ప్రపంచ వాణిజ్యాన్ని పునర్నిర్మించడానికి వైట్ హౌస్ తాజాగా ఈ చర్య తీసుకుంది. రాగి దిగుమతులను సమీక్షించాలనే కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేయడానికి ముందు ట్రంప్ మాట్లాడుతూ, తన నిర్ణయం ప్రపంచంలో పెద్ద ప్రభావం చూపుతుందని అన్నారు. ఇలా ఉండగా, వైట్ హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మాట్లాడుతూ... ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం రాగి లోహం రంగంలో చైనా విస్తరణను అరికట్టడానికి , విస్తృత జాతీయ భద్రతా సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రయత్నంగా అభివర్ణించారు. ఇతర దేశాలు వసూలు చేసే రేట్లకు సరిపోయేలా విస్తృత సుంకాలను అమలు చేయాల్సిన బాధ్యత ట్రంప్‌కు ఉంద న్నారు. అంతే కాకుండా ఆటోమొబైల్స్, కంప్యూటర్ చిప్స్, ఫార్మాస్యూటికల్ ఔషధాలపై కూడా ట్రంప్ నిర్దిష్ట సుంకాలను ప్రతిపాదించారు.

NSD

## KISAN CREDIT CARD

కిసాన్ క్రెడిట్ కార్డ్ కింద ఇప్పటి వరకూ 10 లక్షల కోట్ల రూపాయలకు పైగా రుణాల ను రైతులకు అందించామని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో ఏడు కోట్ల 72 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని ఆ శాఖ పేర్కొంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ అనేది రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ అవసరాలను కొనుగోలు చేయడానికి సకాలంలో, సరసమైన క్రెడిట్‌ను అందించే బ్యాంకింగ్ సౌకర్యం. కాగా, ఏడాదికి 7 శాతం వడ్డీ రేటుతో మూడు లక్షల వరకు KCC ద్వారా స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను

అందించడానికి ప్రభుత్వం బ్యాంకులకు 1.5 శాతం వడ్డీ రాయితీని అందజేస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు తక్షణ తిరిగి చెల్లింపు ప్రోత్సాహకం కింద 3 శాతం అదనపు రాయితీ అందిస్తున్నామని, ఇది రైతులకు వడ్డీ రేటును 4 శాతానికి తగ్గించగలదని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

**CBSE**

2025-26 విద్యా సంవత్సరం నుండి 10వ తరగతికి రెండు దశల్లో బోర్డు పరీక్షలు నిర్వహించడానికి ఉద్దేశించిన ముసాయిదా విధానంపై కేంద్ర మాధ్యమిక విద్యా మండలి (CBSE) ప్రజల నుంచి సూచనలు కోరుతోంది. ముసాయిదా విధానంలో, CBSE 10వ తరగతి బోర్డు పరీక్షలను రెండు దశల్లో నిర్వహించాలని ప్రతిపాది స్తోంది. మొదటి దశ ఫిబ్రవరి నుండి మార్చి వరకు , రెండవ దశ మేలో జరుగుతుంది. వచ్చే నెల 9వ తేదీలోపు తమ ప్రతిస్పందనను సమర్పించాలని CBSE ప్రజలను కోరింది. 2020 జాతీయ విద్యా విధానంలోని రెండు సిఫార్సులను అనుసరించి ముసాయిదా విధానాన్ని రూపొందించినట్లు CBSE తెలిపింది.

NSD

**CRICKET**

ఐసిసి పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్‌లో భాగంగా ఈ మధ్యాహ్నం, లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో గ్రూప్ బి మ్యాచ్‌లో ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభం అవుతుంది.

NSD

**SHUKLA::JAIRAJ MP-I 26.02.2024**

**MAHA - MAHASHIRVRATRI**

The holy festival of Maha Shivratri, is one of the most auspicious festivals for Hindu devotees. In Maharashtra, people across the state

visiting temples and performing special pujas to worship Lord Shiva; this day is also observed as a "dry day" in Maharashtra, meaning liquor sales are prohibited. More from our correspondent:

**(V/C-BHAVANA)**

***Jyotirlingam is a devotional representation of the Hindu god Shiva. Out of total 12 Jyotirlingas in India , Five of them are in Maharashtra: Bhimashankar, in Pune, Trimbakeshwar in Nashik, Grishneshwar in Sambhaji Nagar, Aundha Nagnath, and Parli Vaijnath are in Marathwada. Today all are well prepared to celebrate Mahashivratri uttsav. All temples are decorated with attractive lighting and floral decorations. Various religious program like bhajan, kirtan,pooja, mahaabhishek are organized on the occasion of Mahashivratri. Bhavana AIR news,Mumbai.***

**BHAVANA/MUMBAI/MAIL/0740**

**SHUKLA DP-I 26-02-2024**

**PREZ-MAHASHIVRATRI**

President Droupadi Murmu today extended heartfelt greetings to countrymen on the auspicious occasion of Mahashivratri. In a social media post, the President prayed that the blessings of the Supreme God Mahadev remain on all citizens and India continues to move ahead on the path of progress.

**<><><>PRIYA/0843**

**SHUKLA DP-I 26-02-2024**

**VP-MAHASHIVRATRI**

Vice President Jagdeep Dhankhar today greeted the countrymen on the auspicious occasion of Mahashivratri. In a social media post, Mr. Dhankhar shared that the holy festival is a symbol of self-introspection and spiritual awareness, which inspires the citizens to follow the path of knowledge, patience, and compassion. The Vice President wished that the grace of Lord Shiva remain on the entire universe, and with his blessings, India proceed on the path of progress and prosperity.

**<><><>PRIYA/0855**

**SHUKLA DP-I 26-02-2024**

**PM-MAHASHIVRATRI**

Prime Minister Narendra Modi today wished the citizens of the nation a very happy Mahashivratri. In a social media post, Mr. Modi prayed that this divine occasion, dedicated to Lord Shiva, bring happiness, prosperity, and good health to the citizens. The Prime Minister expressed optimism

that the festival also strengthens the resolve for a developed India.

**<><><>PRIYA/0910**

Prime Minister Narendra Modi has said that Assam is now the centre of unlimited possibilities and gateway to South East Asia and India. He said that Assam will be a manufacturing hub of Eastern India and urged the industrialists to reap the benefits of this strategic location. He said this while addressing the inaugural session of the Advantage Assam 2.0 Investment and Infrastructure Summit in Guwahati yesterday.

**[(null) - 2100 - PM - GATEWAY - ASSAM - ]**

The Prime Minister informed that his government is working on improvement of connectivity, infrastructure and also strengthing the local supply chains in the region.

<><><>

**CBSE**

The Central Board of Secondary Education (CBSE) has sought responses on a draft policy to conduct two board examinations for class 10 from the academic session 2025-26. In the draft policy, the CBSE proposed to conduct board exams of class 10 in two phases, with the first phase taking place from February to March and the second phase in May. The CBSE has urged the stakeholders to submit their response by 9th of next month.CBSE has added that the draft policy has been developed following the two recommendations of the National Education Policy (NEP) 2020.

**SHUKLA DP-I 26.02.2025**

**PM - VEER SAVARKAR**

Prime Minister Narendra Modi today paid tribute to the great revolutionary freedom fighter Veer Savarkar on his death anniversary. In a social media post, Mr Modi said, the nation will never forget Veer Savarkar's invaluable contribution filled with sacrifice, courage and struggle in the freedom movement.

**DIPENDRA/0948**

**TRIPTI::DIVYA DP-I 26.02.2025**

**DAY MAHA KUMBH - LIVE**

The world’s largest spiritual and cultural gathering Maha Kumbh in

Prayagraj will conclude today on the auspicious day of Mahashivratri. Over 65 crore 50 lakh devotees and pilgrims have taken the dip so far as millions are taking the holy dip at various ghats of Triveni Sangam, the confluence of Ganga, Yamuna and Saraswati rivers. A rare celestial alignment that occurs only once in 144 years adds to the speciality of Maha Kumbh this year. Special arrangements have been made by the authorities to ensure that the event is safe, secure, and memorable.

**<><>ADARSH/ABHISHEK/PRAYAGRAJ/MAIL/1043**

**SHUKLA::JAIRAJ MP-I 26.02.2024**

**VP - VISIT**

Vice President, Jagdeep Dhankhar will visit Arunachal Pradesh today. During his day-ling visit, Mr. Dhankhar will participate in the first ever joint mega Nyokum Yullo celebration at Boasimla under Kamporijo circle in Kamle district as chief guest. Union Minister of Parliamentary Affairs and Minority Affairs, Kiren Rijiju will also attend the celebration along with the Vice President. This will be Mr. Dhankhar's third visit to the state after assuming office. Nyokum is a festival celebrated by the Nyishi tribe of the state. The festival is celebrated for better productivity, prosperity and happiness of all human beings on earth.

**RAKESH DOLEY /ITANAGAR/MAIL/0627**

**SHUKLA MP-I 26.02.2025**

**KISAN CREDIT CARD**

A total of over ten lakh crore rupees in loans has been given under the Kisan Credit Card, benefitting seven crore 72 lakh farmers. The Kisan Credit Card (KCC) is a banking product that provides farmers with timely and affordable credit for purchasing agricultural inputs such as seeds, fertilizers, and pesticides. The Union Finance Ministry said the government provides an interest subvention of 1.5 percent to banks for providing short-term agricultural loans through KCC up to three lakh at a concessional interest rate of 7 percent per annum. The Ministry also stated that an additional Prompt Repayment Incentive of 3 percent is provided to farmers on timely repayment of loans, which effectively reduces the rate of interest to 4 percent for farmers. It added that the amount under operative Kisan Credit Card accounts has more than doubled from 4.26 lakh crore rupees in 2014 to over ten lakh crore rupees in December 2024.

**CB/DIPENDRA/0431**

**TRIPTI DP-I 26.02.2025**

**MoS MARGHERITA- FOREIGN VISIT**

Minister of State for External Affairs, Pabitra Margherita will embark on a nine day visit to Uruguay, Bahamas, Barbados, and Nicaragua from Friday. During his visit to Uruguay, the Minister will represent the country at the swearing-in ceremony of President-elect of Uruguay, Yamandu Orsi. The External Affairs Ministry said, this significant event underscores India's commitment to fostering strong bilateral ties with Uruguay. The Minister's visit to the Bahamas will build upon the discussions held between the Indian and Bahamian Prime Ministers during the 2nd India-CARICOM Summit in Guyana last November. This meeting aims to explore new avenues for cooperation and strengthen existing ties between the two nations. In Barbados, Mr Margherita will review bilateral relations, following the highly successful India-CARICOM Summit, and receive the prestigious Honorary Order of Freedom of Barbados Award on behalf of Prime Minister Narendra Modi. This honor was announced during the summit and highlights the strong bond between India and Barbados. The final leg of the Minister's visit will take him to Nicaragua, where he will engage in bilateral meetings, marking the first-ever ministerial visit from the Ministry of External Affairs to Nicaragua. His four nation visit will include meetings with Foreign Ministers, interaction with key political, trade and industry leaders and members of Indian Diaspora. He will also visit bilateral development partnership project sites.

**<><>AMAN/1047**

**SHUKLA MP-II 26.02.2025**

**TRUMP - COPPER TARIFF**

US President Donald Trump has directed the government to consider possible tariffs on copper. This marks the latest move by the White House to tax a wide array of imports and reshape global trade. Trump, before signing the executive order to review copper imports, said that it would have a big impact. Speaking to reporters, White House trade adviser Peter Navarro termed the move as an effort to curb China's expansion in the copper sector and address broader national security concerns. He also emphasized the need to restore domestic mining, smelting, and refining of copper to support potential military and technological requirements. Trump has also owed to implement a broader set of tariffs to match the rates that the US government says other countries charge. Additionally, he has proposed specific tariffs on automobiles, computer chips, and pharmaceutical drugs.

**VISHNU/PTI/0805**

**CRICKET**

In the ICC Men's Champions Trophy cricket, England will face Afghanistan in a crucial Group B encounter at the Gaddafi Stadium in Lahore, Pakistan, this afternoon. The match is scheduled to begin at 2:30 PM IST.